ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్ఠం : 34.0 । కనిష్ఠం : 20.0
ANDHRAJYOTHY
5

జోగులాంబ గద్వాల
జిల్లా వార్తలు
శనివారం 8 ఫిబ్రవరి 2025

ప్రభుత్వ స్థలాలు కబ్జా!

- అనుమతి లేకుండా దాబాలు
- ట్రస్టుల పేరుతో లాడ్జింగ్‌ల నిర్వహణ
- పటించుకోని అటవీ, ఇరిగేషన్‌శాఖ అధికారులు

దోమలపెంట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నల్లమలలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం పరిసర గ్రామాల్లోని దోమలపెంట (బ్రహ్మగిరి) ఈగలపెంటలోని (కృష్ణగిరి) కొండలు కరిగి పోతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆంధ్ర- తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన దోమలపెంట, ఈగలపెంట, పాతాళగంగ గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో బంధి అయ్యాయి. ఈ గ్రామాలలో ఐదు సంవత్సరాల నుంచి ఇళ్ల స్థలాలకు రెక్కలొచ్చాయి. దోమలపెంట, ఈగలపెంట, పాతాళగంగ గ్రామాలు శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో ఏర్పడినవి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు శ్రీశైలం డ్యాం నిర్మాణంలో పని చేసేందుకు అధికారులకు ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల కార్యకలాపాల అవసర నిమిత్తం సున్నిపెంట, దోమలపెంట గ్రామాలలో అప్పట్లో అటవీశాఖకు సంబంధించిన 2500 ఎకరాల స్థలాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నది. అంతే విస్తీర్ణంలో కర్నూల్ జిల్లా మహానంది ప్రాంతంలో భూమిని రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖకు అప్పగించారు. దోమలపెంటలో 1964 సంవత్సరం నుంచి 890 ఎకరాల భూమి పూర్తిగా నేటి వరకు ఇరిగేషన్‌శాఖ ఆధీనంలో ఉన్నది. ఐదు సంవత్సరాల క్రితం దోమలపెంట గ్రామ పంచాయతీగా ఏర్పడిన తరువాత విచ్చల విడిగా ప్రభుత్వ స్థలాలను స్థానికులు, ఆక్రమించి ఇతర ప్రాంతాలవారికి విక్రయిస్తున్నారు. దోమలపెంటలో శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీగా ఉన్నా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. ఇప్పుడు వాటిని ఇతరులకు విక్రయించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకునేందుకు బేరసారాలు సాగుతున్నాయి. స్థలాల ఆక్రమించడంలో అన్ని పార్టీల నాయకులు పోటీపడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మరికొందరు ప్రభుత్వ క్వార్టర్స్‌ను ఆక్రమించి లాడ్జింగ్‌లు, రెస్టారెంట్‌లు నడుపుతున్నారు. పరేషాన్ కాటేజీల దగ్గర రాత్రి అయ్యిందంటే నే డీజేల సౌండ్‌లు, మందుబాబుల విందు వినోదాలతో చెలరేగిపోతున్నారు. ఇంత జరుగుతున్నా అటవీశాఖ, ఇరిగేషన్‌శాఖ, పంచాయతీ అధికారులు స్పందించడం లేదు.


ఫిల్టర్ హౌస్ ఎదురుగా నడుపుతున్న దాబా


దోమలపెంటలో ప్రభుత్వ క్వార్టర్స్‌ను లాడ్జింగ్‌గా నిర్వహణ

పంచాయతీ కార్యదర్శి చేతివాటం

2019 సంవత్సరంలో దోమలపెంటను ప్రత్యేక గ్రామ పంచాయతీగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గతంలో ఇక్కడ ఎటువంటి రికార్డులు ఉండేవికాదు. నూతన పంచాయతీగా ఏర్పడిన తర్వాత ఇక్కడ స్థలాలను ఆక్రమించుకున్న వారి నుంచి పంచాయతీ కార్యదర్శి వేలాది రూపాయలు తీసుకొని ఇరిగేషన్ క్వార్టర్స్, ఖాళీ స్థాలాలు రికార్డులలో నమోదు చేయడంతో కలెక్టర్ కార్యదర్శిని సస్పెండ్ చేశారు.

ఆక్రమణకు గురయింది వాస్తవమే

2014కు ముందు 30 మంది సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహించే వారు. ప్రస్తుతం ఇద్దరు మాత్రమే ఉన్నారు. వారు నీటి సరఫరాకే సరిపోతున్నారు. ఆక్రమణ దారులు తప్పుడు పత్రాలలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. వారికి శాఖ పరమైన నోటీస్‌లు ఇచ్చాం. ఇంటింటీ సర్వే చేసి పూర్తి సమాచారం సేకరిస్తు న్నాం.

- సత్యనారాయణ, ఎఎంఆర్ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ ఈఈ



ఈగలపెంట టూరిజం పార్కింగ్ స్థలంలో అక్రమంగా నిర్మించిన పరేషాన్ కాటేజీలు

కొలిచేవారికి కొంగు బంగారం అంబా భవాని

- నేటి నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు
- విద్యుత్ దీపాలతో ముస్తాబైన దేవాలయం


ఆలయంలోని అంబాభవానీమాత

7

విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం


- రిజర్వాయర్ అడుగుభాగానికి ప్లాస్టిక్ గ్లాస్‌లు, కవర్లు
- నీటిలో కలుస్తున్న వ్యర్థాలు, మరుగుదొడ్డి నీళ్లు
- కలుషితం అవుతున్న జములమ్మ రిజర్వాయర్
- ఇక్కడి నుంచే గద్వాల పట్టణానికి నీటి సరఫరా


ఎటు చూసినా కిలోమీటర్ పరిధి వరకు కనిపిస్తున్న ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు

7

అటవీశాఖ వర్సెస్ చెంచులు

- తొమ్మిది నెలలు సలేశ్వరం సందర్శనపై ఆదివాసీల అభ్యంతరం
- షెడ్యూల్ 50 అమలు చేయాలని అడవి బిడ్డల డిమాండ్


సలేశ్వరం లింగమయ్యను దర్శించుకుంటున్న భక్తులు(ఫైల్)

6

గజవాహనంపై వేంకటేశ్వరుడు

- దేవునితిర్మలాపూర్‌లో వైభవంగా బ్రహ్మోత్సవాలు


గజవాహనంపై వేంకటేశ్వరస్వామిని ఊరేగిస్తున్న భక్తులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం దేవునితిర్మలాపూర్ గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం గజవాహన సేవ కనుల పండుగగా కొనసాగింది. ఆలయ అర్చకులు శేషశర్మ గజవాహనంపై వేంకటేశ్వరుడిని పురవీధుల గుండా ఊరేగించారు. అడుగడుగునా భక్తులు స్వామి వారికి హారతులు ఇచ్చారు. ఆలయ అర్చకులు శేషశర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

నవీన్ మృతి కేసులో.. ఇద్దరిపై కేసు

- తల్లి ఫిర్యాదు మేరకు ట్రాన్స్‌జెండర్, ఆమె తమ్ముడిపై నమోదు చేసిన పోలీసులు

7

విద్యుదాఘాతంతో యువతి మృతి

7

సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


సేవాలాల్ జయంతి వేడుకలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఈ నెల 15న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల నిర్వహణపై గిరిజన నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. ఇందులో గిరిజన సంఘాల నాయకులు, ఉద్యోగులు బాధ్యత తీసుకుని గిరిజన సంప్రదాయబద్ధంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. అధికారులు, గిరిజన సంఘం నాయకులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా జరిపేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. వేడుకల కోసం వనపర్తి జిల్లాకు రూ.2.68 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, గిరిజన సంఘం నాయకులు శంకర్ నాయక్, చంద్రునాయక్, వాల్యానాయక్, గోవింద్ నాయక్, రాధాకృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ముందడుగు వేయాలి

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- అపజయాలకు కుంగిపోవద్దు
- కలెక్టర్ బదావత్ సంతోష్
- కష్టపడకపోతే జీవితంలో రాణించలేం
- ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎంవీఎన్ కశ్యప్
- రత్నగిరి ఫౌండేషన్ ప్రేరణ సదస్సులో వక్తల పిలుపు


కొల్లాపూర్‌లో ప్రేరణ సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్



కొల్లాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నేటి సమాజంలో విద్యార్థులంతా ధైర్యంతో ముందడుగు వేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యా ర్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియం ఆవరణలో ప్రేరణ సదస్సు నిర్వహించారు. రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి జగన్మోహన్‌రావు, ఫౌండేషన్ డైరెక్టర్ జూపల్లి అరుణ్ ల సహకారంతో నిర్వహించిన ఈ సదస్సుకు ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అధ్యక్షత వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యార్థులు మానసిక స్థైర్యం కోల్పోతున్నారని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ జీవితంలో స్థిరపడాలన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల్లో నేర్చుకు న్న విషయాలను సరైన విధంగా రాయలేకపోవడం ఒక ప్రధాన సమస్యగా మారింది. దీని కారణంగా ఒత్తిడికి లోనవుతూ తప్పుదారుల్లోకి వెళ్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతస్థాయికి చేరిన వారు ఏదో ఒక దశలో అపజయాన్ని ఎదుర్కొన్న వారేనని, అపజయం అనేది విజయానికి మొదటి మెట్టుగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎంవీఎన్ కశ్యప్ మాట్లాడుతూ... జీవితంలో కష్టపడకపోతే ఏదీ సాధించలేమన్నారు. ప్రతీ మనిషి జీవితంలో అపజయాలు కూడా ఉంటాయని, అపజయాలకు కుంగిపోవద్దని సూచించారు. మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి అరుణ్ మాట్లాడుతూ... కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న విద్యార్థులకు ఎల్లప్పుడు రత్నగిరి ఫౌండేషన్ అండగా ఉంటుందని, విద్యతో పాటు ఉపాధి రంగాల్లో రాణించేలా తోడ్పాటునందిస్తుందన్నారు. అదేవిధంగా బాల పురస్కార అవార్డు గ్రహీత లక్ష్మి పైడ్యాల చేసిన నృత్యం ఆకట్టుకున్నది. కార్యక్రమంలో డీఈవో రమేష్ కుమార్, డీఐవో వెంకటరమణ, ఆర్డీవో భన్సీలాల్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, తహసీల్దార్ విష్ణువర్ధన్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


ప్రేరణ సదస్సుకు హాజరైన విద్యార్థులు

నాపై తప్పుడు ప్రచారం: మంత్రి

6

ఈవీఎం గోదాం తనిఖీ


ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం కలెక్టర్ బదావత్ సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత గల అంశమని, అందుకే ప్రతీ నెల నిర్దేశిత సమయంలో వీటి భద్రతను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈవీఎం గోడౌన్ తనిఖీ సందర్భంగా ఈవీఎంల నిల్వ పరిస్థితులు, భద్రత ఏర్పాట్లు, గోడౌన్‌కు సంబంధించిన సీసీ కెమెరాల కార్యకలాపాలను ఆయన పరిలించారు. అలాగే ఈవీఎంల భద్రతకు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ తహసీల్దార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరాధ్యది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- విద్యార్థిని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డ నాయకులు


బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ గురుకుల పాఠశాలలో అనుమానాస్పదంగా మృతిచెందిన ఆరాధ్యది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని, విద్యార్థిని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ డిమాండ్ చేశారు. బాలానగర్ మండలంలోని గురుకుల పాఠశాలలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఆరాధ్య కుటుంబాన్ని ఆమె స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లిలో వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆరాధ్య పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రూ. 50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్, జైపాల్‌యాదవ్‌లు మాట్లాడుతూ గురుకులాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు మానసిక నిపుణులతో తరగతులు చెప్పించాల్సి ఉందన్నారు. ఆరాధ్య మృతిపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు వివిధ కారణాలతో 56 మంది గురుకుల విద్యార్థులు మృతి చెందితే ప్రభుత్వం పట్టించున్న పాపానపోలేదని విమర్శించారు. విద్యార్థిని మృతికి సీఎం బాధ్యత వహించాలని, తక్షణమే ముఖ్య మంత్రిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.5 కోట్లు ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మిషన్‌భగీరథ మాజీ వైస్ చెర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ జడ్పీటీసీ సభ్యులు విజితా రెడ్డి, రాములమ్మ, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, నాయకులు ఉన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న లక్ష్మీపతిగౌడ్

న్యాయ వ్యవస్థలో అందరికీ
సమాన హక్కులు

● నారాయణపేట
పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్

నారాయణపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్‌లు అన్నారు. శుక్రవారం నారాయణపేట శ్రీసాయి స్కూల్, చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు మాట్లాడారు. ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని నిర్భయంగా పొందుతారన్నారు. ప్రజలందరు సమానమేనని ఉన్నవాళ్లు, పేదవాళ్లు అని తేడా లేదన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైన విశ్వకర్మ యోజనా కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. లైంగిక వేధింపుల నివారణకు చట్టం ఉందని, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలో వివరించారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపిస్తారన్నారు.

బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో
సాంకేతిక సమస్య

● తూకాలు ఆలస్యం అవుతాయంటూ హమాలీల నిరసన

జడ్చర్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో సర్వర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడం కారణంగా టెండర్ ప్రకటన ఆలస్యమైంది. టెండర్ ప్రకటన ఆలస్యం కారణంగా తూకాలు ఆలస్యం అవుతాయంటూ శుక్రవారం హమాలీలు నిరసన వ్యక్తం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం బస్తాలను తూకాలు వేయకపోవడంతో మార్కెట్‌లో గందరగోళ పరిస్థితి నెలకొంది. పరిస్థితి అదుపు తప్పకముందే బాదేపల్లి మార్కెట్ పాలకవర్గం సభ్యులు, పోలీసులు చర్యలు చేపట్టడంతో సమస్య సద్దుమణిగింది. బాదేపల్లి మార్కెట్‌కు 307 మంది రైతులు 4,765 క్వింటాళ్ల వేరుశనగను విక్రయానికి తీసుకొచ్చారు. కాగా సర్వర్‌లో సాంకేతిక సమస్య కారణంగా ధరల ప్రకటన (టెండర్) వెల్లడించడం ఆలస్యమైంది. క్వింటాలు వేరుశనగకు గరిష్ఠంగా రూ.6,662, కనిష్ఠంగా రూ.4,027, మాడల్ ధరగా రూ.6,190 పలికింది. వీటితో పాటు కందులు, ఆముదాలు, బెబ్బర్లు, మక్కలు, రాగులు విక్రయానికి రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చారు. కాగా టెండర్ ప్రకటనను మార్కెట్ అధికారులు మధ్యాహ్నం 3.30 గంటలకు వెల్లడించారు. టెండర్ ప్రకటన ఆలస్యం కారణంగా తూకాలు ఆలస్యం అవుతాయని, అర్ధరాత్రి వరకు తూకాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ హమాలీలు నిరసన వ్యక్తం చేస్తూ తాత్కాలికంగా తూకాలు నిలిపివేశారు. బాదేపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్‌గౌడ్, కౌన్సిలర్లు శివ్వ కిశోర్, సునీల్ సాంక్ల, కమిషన్ ఏజెంట్లు, ట్రేడర్స్‌లతో పాటు హమాలీలతో మహబూబ్‌నగర్ వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి సమావేశం నిర్వహించి, తూకాలు వేసే విధంగా సర్ది చెప్పారు. అనంతరం హమాలీలు తూకాలు ప్రారంభించడంతో సమస్య సద్దుమణిగింది. టెండర్ ప్రకటన ఆలస్యం కాకుండా చూడాలని మార్కెట్ అధికారుల దృష్టికి తెచ్చారు.


బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలు, కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్స్‌తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సుదర్శన్


హుబ్లీలో దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరులో
స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ

● అంగీకరించిన దేశ్‌పాండే ఫౌండేషన్ ● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): పాలమూరులో ఒక కేజీబీవీతో పాటు ఒక డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చేందుకు దేశ్‌పాండే ఫౌండేషన్ అంగీకరించిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం హుబ్లీలో రెండు రోజుల పాటు జరుగుతున్న కాన్ఫరెన్స్‌లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఎమ్మెల్యే యెన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ్‌పాండే ఫౌండేషన్ చైర్మన్ గురురాజ్ దేశ్‌పాండేను యెన్నం కలిసి పాలమూరులో విద్యాభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. విద్యా నిధి, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్, మహబూబ్‌నగర్ ఫస్ట్ నవరత్నాల గురించి తెలిపారు. ఆ చర్యలను అభినందించిన గురురాజ్ దేశ్‌పాండే శిక్షణ ఇచ్చేందుకు అంగీకరించారు.

మహిళలు క్రీడల్లో రాణించాలి


మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణిని మెడల్‌తో అభినందిస్తున్న ఎస్పీ

నారాయణపేట
ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మహిళలు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025లో భాగంగా జిల్లా నుంచి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్‌లో 4.10 మీటర్ల జంప్ చేసి బ్రౌన్ మెడల్ సాధించారు. శుక్రవారం నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కానిస్టేబుల్ సంధ్యారాణిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు. క్రీడాకారులు తమ కృషి, పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

● సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు ● 10న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

పాలమూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసి ఆదాని, అంబాని లాంటి పెట్టుబడిదారులకు మేలు చేసే తెచ్చిందని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీనియర్ నాయకుడు కిల్లె గోపాల్ అన్నారు. హైదరాబాద్‌లో ఈనెల 10న చేపట్టనున్న ప్రజా సంఘాల ధర్నాను విజయవంతం కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయం వద్ద కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేదిలేదని మోదీ ప్రభుత్వం తెగేసి చెప్పిందని, రెండు లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం రూ.86 వేల కోట్లు కేటాయించిందని అన్నారు. అవాజ్ కార్యదర్శి ఖయ్యూం, నల్లవెల్లి కురుమూర్తి, తెలుగు సత్తయ్య, చంద్రకాంత్, భరత్ పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సంక్షేమ పాలనతో పేదలకు అండ


కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలు అమలు చేశామన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన పేదల కష్టాలు తీర్చి వారికి అన్ని విధాల చేయూతనిచ్చి సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గణేష్‌కుమార్, రవికుమార్, గోలపల్లి నారాయణ, రమేష్, ఫయాజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నన్ను చంపేస్తారా?
రైతులకు న్యాయం చేస్తారా?

- దళితులు, గిరిజనులు, రైతుల పక్షానే నా పోరాటం
- భూముల అంశంలో పెద్దవాళ్లు ఉన్నారని బయటికి వచ్చి చెప్తున్నా..!
- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : 'భూముల ఆక్రమణ విషయంలో కొందరు పెద్దవాళ్లు ఉన్నారు.. ఈ విషయాన్ని నేను బయటకు వచ్చి చెప్తున్నాను.. ఆ పెద్దవాళ్లు నన్ను చంపేస్తారా? లేదా రైతులకు న్యాయం చేస్తారా? ఆలోచించుకోవాలి' అని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. అన్యాయం జరిగిన దళితులు, గిరిజనులు, రైతుల పక్షానే నా పోరాటం అని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు ఆయనతో మాట్లాడారు. ఇటీవల నిర్వహించుకున్న రహస్య సమావేశంతో పాటు, పార్టీ నిర్వహించిన ఎమ్మెల్యేల భేటీలో చర్చించుకున్న అంశాలపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఇటీవల జరిగిన రహస్య సమావేశం, ఎమ్మెల్యేలతో పార్టీ నిర్వహించిన భేటీలో చర్చించుకున్న అంశాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఖైదీ నెంబరు 150 సినిమాలో రైతుల భూములను ధనవంతులు లాక్కుంటూ ఉంటే, చిరంజీవి వారితో కొట్లాడతాడని, దీంతో ఆయనపై తప్పుడు ఆరోపణలు పెట్టి జైలుకు పంపిస్తరనిగుర్తు చేశారు. ఆ సినిమాలోని సన్నివేశంలో జరిగినట్లుగానే తాను ఆ విషయాన్ని బయటికి వెల్లడించానన్నారు. మీడియా అటెన్షన్ కూడా ఎక్కడికి వెళ్లాలో, అక్కడికే వెళ్లాలని, రైతుల కోసం పోరాడాలని కోరారు. కొంత మంది ధనవంతులు తాము చేస్తున్న అన్యాయాలను బయటికి, మీడియాకు తెలియకుండా ఉండేందుకు ప్రయత్నిస్తారన్నారు. మీడియా బాధితుల పక్షాన ఫోకస్ చేయాలన్నారు. న్యాయానికి మద్దతు తెలపాలని కోరారు. 10 మంది ఎమ్మెల్యేల రహస్య భేటీపై విలేకరులు ప్రశ్నించగా, 'మీటింగ్ ఏముంది ఆ రోజు బిర్యానీ తిన్నము.. మటన్ కర్రీ చెప్పుకున్నాం.. స్వీటు తిన్నం.. ఎవరింటికి వాళ్లు వెళ్లిపోయినం..' అని సమాధానమిచ్చారు. పాలమూరు నుంచి ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలమంతా అండగా ఉన్నామని, ఎమ్మెల్యేలందరికీ ముఖ్యమంత్రి అండగా ఉన్నారని తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ గీత దాటలేదని స్పష్టం చేశారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఉదండాపూర్ ప్రాజెక్ట్‌లో నిర్వాసితులకు న్యాయం జరగలేదని, నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై చర్చించుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొన్ని ఇన్‌ఫ్రా కంపెనీలకు నిధులను పెంచి చెల్లించారని, రైతులకు పరిహారం పెంచి ఇవ్వలేదని, ఈ అంశంపైనే తాను పోరాటం చేస్తున్నానన్నారు. ఉదండాపూర్ రైతుల పక్షాన పోరాడుతానని, ఇన్‌ఫ్రా కంపెనీలకు పెంచి ఇచ్చిన విధంగా రైతులకు పరిహారం పెంచి ఇవ్వాలనే అంశంపై పోరాడుతానన్నారు.

అటవీశాఖ వర్సెస్ చెంచులు

- తొమ్మిది నెలలు సలేశ్వరం సందర్శనపై చెంచుల అభ్యంతరం
- షెడ్యూల్ 50 అమలు చేయాలని అడవి బిడ్డల డిమాండ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఏడాదిలో తొమ్మిది నెలలు సలేశ్వరం లింగమయ్యను భక్తులు దర్శించుకునేలా అటవీశాఖ సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకు చెంచుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసి సంప్రదాయాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే ఉద్యమిస్తామని చెంచులు హెచ్చరిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు 2,611 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇందులో ప్రసిద్ధమైన సలేశ్వరం లింగమయ్య, కొలువుదీరి ఉన్నాడు. ప్రతీ ఏటా చైత్రపౌర్ణమి నాడు సలేశ్వర లింగమయ్యను దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతారు. దట్టమైన అటవీ మార్గం గుండా కొండలు, లోయలు దిగుతూ స్వామి సేవలో తరిస్తారు. ఉమ్మడి రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి తరలి వస్తుంటారు.

వివాదం ఏమిటంటే?

సలేశ్వరం లింగమయ్య స్వామిని దర్శించుకునే క్రమంలో భక్తుల మనోభావాలు అటవీశాఖ చేస్తున్న సన్నాహాల మధ్య అనేక అభిప్రాయ భేదాలు ఉన్నాయి. దాదాపు 500 సంవత్సరాల పురాతనమైన సలేశ్వరంలో 1990 వరకు జాతర 11 రోజుల పాటు కొనసాగేది. ఈ క్రమంలో అటవీ సంరక్షణ పేరుతో దర్శనాన్ని 11 రోజుల నుంచి 5 రోజులకు కుదించారు. ఆ తర్వాత 3 రోజులకు పరిమితం చేశారు. ఈ అంశం చెంచులను ఆవేదనకు గురి చేసింది. షెడ్యూల్ 50 ప్రకారం ఆదివాసి దేవతలు వారి సంస్కృతి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధను చూపెట్టాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల వ్యతిరేకత ఉత్పన్నమౌతుంది.


సలేశ్వరం లింగమయ్య మూల విరాట్

ఆదాయం వద్దు, మనోభావాలే ముఖ్యం

సలేశ్వరం సందర్శనను భక్తులకు తామే వాహనాలు సమకూర్చి తీసుకెళ్తామని, అందులో వచ్చే ఆదాయాన్ని పరిసర ప్రాంతంలోని చెంచుపెంటల్లో నివసిస్తున్న వారికి 30 శాతం ఇస్తామని అటవీశాఖ అధికారులు చేస్తున్న ప్రతిపాదనను చెంచులు ఎంత మాత్రం అంగీకరించడం లేదు. వన్యప్రాణుల సంరక్షణ పేరిట మైదాన ప్రాంతాల్లో తరళించే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం ఎకో టూరిజం, ప్రార్థనాలయాల సందర్శన పేరిట పర్యాటకులను నల్లమల్లలో ఎందుకు అనుమతిస్తున్నారని వారి ప్రశ్నిస్తున్నారు.

మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం



రాజ్యాంగం ప్రకారం 50 షెడ్యూలు అమలు నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఆదివాసి ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఎలాంటి ప్రయత్నాలను కూడా సహించేది లేదు. వన్యప్రాణుల సంరక్షణ పేరిట చెంచులను మైదాన ప్రాంతాలకు తరళిస్తున్న ప్రభుత్వం మా మనోభావాలను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యమం తప్పదు.

- తోకల గురువయ్య, చెంచులోకం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అప్పాపూర్

నాపై తప్పుడు ప్రచారం

- ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు
- సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లా
- ఇదంతా హరీశ్ రావు కుట్ర
- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


సభలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): 'నాపై తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు' అని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ పట్టణంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రేరణ సదస్సులో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రస్తావిస్తూ.. తనపై కూడా వాట్సాప్, సోషల్ మీడియా, ఒక టీవీ తప్పుడు ప్రచారం చేసిందని అసహనం వ్యక్తం చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి, వీపనగండ్ల మండలాలతో పాటు వనపర్తి, గద్వాల, మక్తల్ దేవరకద్ర నియోజకవర్గాల్లో సాగునీరు లేక ఎండిపోతున్న పైర్లను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుకోసం కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి జూరాలకు నీరు తెచ్చేందుకు సహచర మంత్రితో పాటు, ఐదు గురు ఎమ్మెల్యేలతో కలిసి కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే విశ్వనాథ్‌లను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. జూరాలకు నాలుగు టీఎంసీల నీరు తీసుకువచ్చేందుకు వారిని ఒప్పించామన్నారు. గురువారం జరిగిన సీఎల్పీ మీటింగ్ సందర్భంగా అందరితో కలిసి భోజనం చేస్తుండగా ఒక టీవీ ఛానల్‌లో తనపై తప్పుడు ప్రచారం చేశారన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎంగా రేవంత్‌రెడ్డిని వద్దంటున్నారంటూ తప్పుడు సమాచారంతో సోషల్ మీడియాలో పబ్లిసిటీ చేశారన్నారు. తాను ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు ఇంత దుర్మార్గంగా సోషల్ మీడియాను వాడుకోవడం సిగ్గు చేటు అని అన్నారు. దీని వెనుక మాజీ మంత్రి హరీశ్‌రావు ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు జూపల్లి సభలో పేర్కొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి

- అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్

బల్మూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్ పాల్గొని సూచనలు చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. వైద్యాధికారి డాక్టర్ కల్పనా, డాక్టర్ రాజేష్, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, సీహెచ్‌వో విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకటయ్య, ఉమా వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్

ఇంటి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఇంటి పన్ను చెల్లించి ఆత్మకూరు పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆత్మకూరు మునిసిపల్ కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఆయా కాలనీల్లో మునిసిపల్ సిబ్బందితో కలిసి ఇంటి పన్నులను వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని ప్రజలు ఇంటిపన్ను, నీటి పన్ను వంటి వాటిని సకాలంలో చెల్లిస్తేనే పట్టణ అభివృద్ధి సీసీ రోడ్లు, వీధి లైట్లు, మురుగునీటి కాలువల మరమ్మతు సకాలంలో పట్టణ అభివృద్ధి చేపట్టేందుకు వీలవుతుందని గుర్తు చేశారు. అనంతరం ఎంవీ రామన్ పాఠశాల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ రెండు లక్షల నలభై వేలరూపాయల ఇంటి పన్నును చెల్లించారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా...

ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఆత్మకూరును తీర్చి దిద్దుకునేందుకు వ్యాపారస్తులు పట్టణ ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ శశిధర్ పేర్కొన్నారు. ప్లాస్టిక్ నివారణపై ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని వ్యాపార సముదాయాల్లో తనిఖీ నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లతో వ్యాపారాలు కొనసాగిస్తున్న యజమానులకు రూ.2 వేల జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకంతో వాతావరణం కలుషితం కావడమే కాకుండా, వర్షపు నీటిని భూమిలోకి ఇంకి పోకుండా చేసి భూగర్భ జలాల ఉత్పత్తిని అడ్డుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడితే క్యాన్సర్, క్షయ వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో మన పూర్వీకులు దుకాణాల నుంచి సరకులు తెచ్చుకునేందుకు కాటన్ బ్యాగులు, తీసుకువెళ్లి సరుకులు తెచ్చుకునే వారు అదే మాదిరిగానే దుకాణాలకు వెళ్లే సమయంలో పట్టణ ప్రజలు కాటన్ సంచులు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


ఇంటి పన్ను తీసుకుంటున్న కమిషనర్ శశిధర్

ఉచిత కోచింగ్‌కు
దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీయువకు లకు ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ సేవల ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టీజీబీసీ స్టడీ సర్కిల్ గద్వాల డైరెక్టర్ కె. రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వారికి వంద రోజుల పాటు ఇచ్చే ఉచిత శిక్షణ కోసం బీసీ అభ్యర్థులకు 75శాతం, ఇతరులకు 25శాతం రిజర్వేష న్ ద్వారా సీట్లు కేటాయిస్తారని, దరఖాస్తు దారుల వయోపరిమితి 39ఏళ్లలోపు ఉండాలని, తల్లిదండ్రుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణవాసులకు రూ.2లక్షలలోపు ఉండాలని తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు ఆన్‌లైన్ ద రఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణ తరగతులు ఈనెల 15నుంచి ప్రారంభమవుతాయని, స్టడీ మెటీరియల్ అందజేస్తారని అన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో

విజేతగా నిలవాలి

» జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం జాయింట్ సెక్రటరీ రాఘవేందర్



ఉమ్మడి జిల్లా పురుషుల సాఫ్ట్‌బాల్ జట్టు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా జట్టు విజేతగా నిలవాలని జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం జాయింట్ సెక్రటరీ రాఘవేందర్ అన్నారు. వరంగల్ జిల్లాలో 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా పురుషుల జట్టు తరలివెళ్లింది. శుక్రవారం స్టేడియం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జట్టు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. సాఫ్ట్‌బాల్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని గుర్తు చేశారు. టోర్నీలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి టోర్నీకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా పురుషుల జట్టు...

కిరణ్‌కుమార్, మోహన్, వెంకటేశ్, వంశీ, ప్రకాష్, నితిన్, ప్రవీణ్, రాహుల్, అక్సర్, రహెమాన్, శ్రీనునాయక్, ప్రవీణ్, అక్షయ్ ఉన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించిన హుమేరాబేగం

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కరాటే పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కింగ్ షోటోకాన్ డూ ఇండియా విద్యార్థిని హుమేరాబేగం ప్రతిభ చాటింది. శుక్రవారం జరిగిన కటాస్ గ్రీన్‌బెల్టు విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషఖాద్రీ తెలిపారు. పత కం సాధించడం పట్ల కింగ్ షోటోకాన్ ప్రతినిధులు లక్ష్మణ్, చెన్నవీరయ్య, తిరు పతయ్య, మహేందర్‌నాయక్ అభినందించారు.

క్రైం కార్నర్

నవీన్‌కుమార్ మృతి కేసులో

ఇద్దరిపై కేసు

» తల్లి ఫిర్యాదు మేరకు ట్రాన్స్‌జెండర్, ఆమె తమ్ముడిపై నమోదు చేసిన పోలీసులు



మృతుని బంధువుల నుంచి వివరాలను సేకరిస్తున్న ఎస్ఐ కళ్యాణ్‌కుమార్



నవీన్ కుమార్(ఫైల్)

గద్వాల క్రైం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నవీన్‌కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయని బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ట్రాన్స్‌జెండర్ పల్లవితో పాటు ఆమె తమ్ముడు నరేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్‌కుమార్ తెలిపారు. గురువారం రాత్రి చింతలపేటకు చెందిన నెమలికంటి పవన్‌కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ వివరాలు వెల్లడించారు. ఈ నెల 4న కడుపునొప్పితో పురుగుమందు తాగడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లి తర్వాత మెరుగైన చికిత్స కోసం కర్నూల్‌కు తరలించి చికిత్స నిర్వహించారు. అయితే ఆర్థిక సమస్య ఉండటంతో గురువారం రాత్రి మళ్లీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలో నవీన్‌కుమార్ మృతిపై ట్రాన్స్‌జెండర్ పల్లవి అలియాస్ రవి, ఆమె తమ్ముడు నరేశ్‌లపై పలు అనుమానాలు ఉన్నట్లు మృతుని తల్లి శకుంతల ఫిర్యాదు చేసిందని ఎస్ఐ వివరించారు. ఈ మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అయితే నవీన్‌కుమార్ గత రెండున్నర ఏళ్లుగా పల్లవితో చనువుగా ఉండేవాడు. అంతేగాకుండా అతడు పురుగు మందు తాగినప్పుడు పల్లవి తమ్ముడు నరేష్ ఆసుపత్రికి తీసుకెళ్లడంతో పలు అనుమానాలు ఉన్నట్లు ఎస్ఐ వెల్లడించారు. దీంతో పాటు మృతుడి ఒంటిపై కొన్ని గాయాలు ఉండటంతో మృతికి ట్రాన్స్‌జెండర్‌తో పాటు ఆమె తమ్ముడు ఉన్నారని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు ఎస్ఐ వివరించారు. అంతేకాకుండా తాను కడుపునొప్పి తాళలేక పురుగుమందు తాగినట్లు నవీన్‌కుమార్ ఆసుపత్రి వర్గాలకు వెల్లడించినట్లు ఎస్ఐ చెప్పారు. ఏది ఏమైనా ఈ విషయంపై దర్యాప్తు చేసి త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత బంధువులతో విషయాలను చర్చించి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువతి మృతి



మౌనిక(ఫైల్)

పెబ్బేరు రూరల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లా శ్రీరంగాపురం పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన జల్లాపురం మౌనిక (22) విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి అవసరాలకు నీటి సరఫరాకు వినియోగించే విద్యుత్తు మోటార్‌ను ఆన్ చేస్తున్న సందర్భంలో షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు.

యువతి అదృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామానికి చెందిన బల్మూరు శ్రీజ(19) అదృశ్యమైనట్లు ఎస్ఐ గోవర్ధన్ శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం.. శ్రీపురం గ్రామానికి చెందిన శ్రీజ గురువారం రాత్రి ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో శ్రీజ తండ్రి బలమూరి భీష్మాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

అమరచింత, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. గురువారం పోలీస్ బృందం డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేస్తుండగా మద్యం తాగి ద్విచక్ర వాహనాలను నడుపుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆత్మకూరులోని కోర్టులో హాజరు పరచగా న్యాయ అధికారి ఇద్దరికీ వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు సురేష్ తెలిపారు.

మండల పరిధిలోని పామిరెడ్డిపల్లికి చెందిన నరసింహ, రత్నారెడ్డి, అమరచింతకు చెందిన శేఖర్‌లకు 6 రోజుల పాటు సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

విచ్చలవిడిగా

ప్లాస్టిక్ వినియోగం



ఎటు చూసినా కిలోమీటర్ పరిధి వరకు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు

» రిజర్వాయర్ అడుగుభాగానికి ప్లాస్టిక్ గ్లాస్‌లు, కవర్లు
» నీటిలో కలుస్తున్న వ్యర్థాలు, మరుగుదొడ్డి నీళ్లు
» కలుషితం అవుతున్న జములమ్మ రిజర్వాయర్
» ఇక్కడి నుంచే గద్వాల పట్టణానికి నీటి పరఫరా

గద్వాల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జములమ్మ బ్రహోత్సవాల్లో ప్లాస్టిక్ గ్లాస్‌లు కవర్ల వినియోగం విచ్చలవిడిగా జరుగుతుంది. అంగళ్ల నుంచి పెద్ద ఎత్తున ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లను ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా జాతరలో షామియానాలు వేసుకొని నైవేద్యం పెట్టే భక్తులు వారు ఇచ్చే విందు భోజనాలతో వచ్చే వ్యర్థాలు, ప్లాస్టిక్ గ్లాసులు, విస్తరాకుల ద్వారా పెద్ద ఎత్తున ప్లాస్టిక్ పోగు అవుతున్నది. టెంకాయలు, పూల విక్రయదారులు ప్లాస్టిక్ కవర్ల ద్వారా విక్రయాలు చేస్తున్నారు. అవి ఆలయం లోపలికి చేరుతున్నాయి. ప్లాస్టిక్ స్థానంలో బట్టకవర్లను ఉపయోగించాలని అగ్రిమెంటులో ఉన్నప్పటికీ పాటించడం లేదు. వీటిని ఉపయోగించి వాడి పాడేయంతో ఆలయ పరిసరాలతో పాటు బయట కూడా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు గ్లాస్‌లు కనిపి స్తుంటాయి. ఇవన్నీ రిజర్వాయర్‌లో కి చేరిపోతున్నాయి. అదేవిధంగా రిజర్వాయర్ సమీపంలో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ వారు మరుగు దొడ్డి నీళ్లను కూడా అందులో కలుపేస్తున్నారు. ఫలి తంగా నీరు కలుషితం అవుతున్నది. ప్రస్తుతం జమ్మిచేడు మునిసిపాలిటీలో విలీనం అయ్యింది. ఈ ప్రాంతమంతా మునిసిపల్ పరిధిలో ఉంది. గద్వాల పట్టణంతో పాటు జాతర పరిసరాలలోని ప్లాస్టిక్ నిషేధం అమలును గట్టిగా చేయాల్సిన అవసరం ఉంది.

● **కలుషితమవుతున్న రిజర్వాయర్**

గద్వాల పట్టణానికి మంచినీరు అందించే జములమ్మ రిజర్వాయర్ కలుషితం అవుతున్నది. జములమ్మ బ్రహ్మోత్సవాలలో విచ్చలవిడిగా వినియోగించే ప్లాస్టిక్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు రిజర్వాయర్‌లో కలుస్తున్నాయి. అదే విధంగా సమీపంలోని ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కూడా వ్యర్థాలను రిజర్వాయర్‌లోకి విడుదల చేస్తున్నారు. దీని మూలంగా నీరు కలుషితం అవుతున్నది. ఇది స్పష్టంగా కనిపిస్తున్నది. బ్యాక్టీరియా ఫంగస్ లాంటివి చేరి అది ఫిల్టర్ బెడ్ ద్వారా తాగునీటిలో సరఫరా అవుతున్నది.

గద్వాల పట్టణంలో దాదాపు చాలా వార్డులకు జములమ్మ ఫిల్టర్‌బెడ్ ద్వారానే మంచినీరు సరఫరా అవుతున్నది. ఇలాంటి పథకాన్ని అందిస్తున్న రిజర్వాయర్‌పై మునిసిపాలిటీ అధికారులు ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉంది. రిజర్వాయర్‌లో ఎలాంటి ప్రమాదకర వ్యర్థాలు కలవకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

● **ప్లాస్టిక్ డంపింగ్ యార్డులోకి..**

కాగా మంగళ, శుక్రవారాలలో వెలువడే వ్యర్థాలు మునిసిపల్ సిబ్బంది పరిశుభ్రం చేసి డంపింగ్ యార్డులోకి పోతుంది. అందులో సగానికిపైగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులే ఉన్నాయి. అవి భూమిలోకి ఇంకడానికి ఏళ్ల సమయం పట్టే అవకాశం ఉంది. ఇది ప్రమాదకం. దీనిని నిర్మూలించడానికి భక్తులకు అవగాహన చేయడంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మూడు రోజుల క్రితం మెప్మా సిబ్బంది తడి పొడి చెత్తపై భక్తులు లేని సమయంలో జములమ్మ రోడ్డు వెంట అవగాహన చేశారు. ప్రతి మంగళ, శుక్రవారాలలో అవగాహన కార్యక్రమంతో పాటు విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే ఐదు నెలల పాటు టన్నులకొద్ది ప్లాస్టిక్ ప్రోగయ్యే అవకాశముంది.

కొలిచే వారికి

కొంగు బంగారం అంబా భవాని

» నేటి నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు
» విద్యుత్ దీపాలతో ముస్తాబైన ఆలయం



పట్టణంలో ఏర్పాటు చేసిన దేవతల ప్రతిమలు

కొత్తకోట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కొత్తకోట పట్టణంలోని అంబా భవాని మాత కొలిచే వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్నది. కోరిన కోర్కెలు నెరవేరడంతో అంబా భవాని మాతను దర్శనం చేసుకొని మొక్కులు చెల్లిస్తారు. వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. భక్తుల విరాళాలు, దాతల సహకారంతో అంబా భవాని మాత దేవాలయం పునఃనిర్మాణం చేసుకుంది. అందులో భాగంగా ఆలయ శిఖరం, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.

ఆలయ చరిత్ర ..

కొత్తకోట పట్టణానికి చెందిన వీరేశం వ్యాపారం నిమిత్తం పాలెం గ్రామం వెళ్లి తిరిగి వస్తుండగా వాగులో ఉన్న పెద్ద బండ వద్ద నుంచి నేను మీ ఊరికి వస్తాను అని రోజూ శబ్దం వచ్చేది.. ఓ రోజు నీవు ఎవరు మా ఊరికి ఎందుకు వస్తావని భయంతో అడిగా డు. నేను భవానీ మాతను.. నీవు మీ ఊరి ప్రజలతో పచ్చికుండ (బండువా)లో నీళ్లు తీసుకొని వస్తే వస్తానని తిరిగి శబ్దం వచ్చింది. ఆ మేరకు శుక్రవారం రోజున ప్రజలతో కలిసి పచ్చికుండ తీసుకొని వీరేశం వెళ్లి కొత్తకోటకు తీసుకొచ్చి చెట్టు వద్దకు వచ్చాడు. అంతకు ముందు లేని చిన్నరాయి (స్వయంభూ) విగ్రహం రూపంలో వెలియడంతో పూజలు చేశారు. అలా పూజలు చేస్తున్న కొంత కాలానికి చెట్టు ఎదురుగా నిద్రిస్తున్న ఓ జంగమయ్యను నిద్ర లేపి నాకు గుడి కటించండని మరోసారి శబ్దం రావడంతో ఆయన విరేశంకు చెప్పాడు. ఆలయం నిర్మించి తుల్జాపూర్ నుంచి భవాని మాత విగ్రహం తెచ్చి 1941 ఫిబ్రవరి 6న ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి భవాని మాత భక్తుల ఇలవేల్పుగా వెలుగొందుతోంది.

మూడు రోజుల పాటు పూజలు ..

అంబా భవాని దేవాలయం శిఖర కలశ, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. 8వ తేదీన రాఘవేంద్రస్వామి ఆలయం నుంచి శిఖర కలశాల శోభాయాత్రగా తీసుకొస్తున్నారు. ఆలయంలో పలు రకాలైన ప్రత్యేక పూజలు చేపట్టడం జరుగుతుంది. 9న విగ్రహాలకు ప్రతిష్ఠాంగ అభిషేకాలు, శిల ప్రతిమ, ధాన్యాదివాసం, రత్నాదివాసం, పంచామృతాది, పుష్పాదివాసం, కుంభపూజలు చేస్తున్నారు. 10న శిఖర కలశ, నవగ్రహ, ధ్వజ స్తంభ శ్రీశైల సారంగధర మఠం కోటేశ్వరస్వామి చెన్నపురాపల్లిచే ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నారు.

ముస్తాబైన ఆలయం..

అంబా భవాని దేవాలయంలో ధ్వజస్తంభ, శిఖర, కలశ, నవగ్రహ ప్రతిష్ఠాపన పూజలను పురష్కరించుకొని నూతనంగా నిర్మించిన దేవాలయం విద్యుత్ దీపాలతో అలంకరించారు. అక్కడక్కడ భవాని, ధనలక్ష్మీ, సరస్వతి మాత ప్రతిమలు విద్యుత్‌కాంతులతో మెరిసి పోతున్నాయి.



విద్యుత్ కాంతులతో ఆలయం

వేద మంత్రోచ్ఛాణలతో

విగ్రహాలకు అభిషేకాలు



నందివడ్డెమాన్‌లోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలోని యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకొని దేవతా విగ్రహాలకు అభిషేకాలు, జలాధివాసం అభిషేకాలను పురోహితుల వేద మంత్రోచ్చారణలతో వైభవంగా చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం నంది వడ్డెమాన్ గ్రామంలో పురాతన లక్ష్మీ చెన్నకేశవ ఆలయ పునః ప్రతిష్ఠా మహోత్సవం మూడో రోజు శుక్రవారం ఉదయం ద్వారతోరణ ధ్వజకుంభారాధన, ప్రాతరాధన, బాలభోగ నివేదన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం కర్మాంగ స్నపనం (ఆలయంలోని బింబాలను, యంత్రాలను ప్రత్యేకంగా అభిషేకించడం), జలాధివాసం (ప్రతిష్ఠ చేసేముందు దేవతా విగ్రహాలను నీటిలో ఉంచడం) వంటి అభిషేకాలు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నంద కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కనుల పండువగా నిర్వహించారు.

ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి ప్రతీ రోజు వేలాదిగా వస్తున్న భక్తులందరికీ తిప్పిరెడ్డి దామోదర్ రెడ్డి, సుగుణమ్మ దంపతులు, గంగుల విజయ భాస్కర్ రెడ్డి, గీతారెడ్డి (యూఎస్ఏ) దంపతులు, తిప్పిరెడ్డి లక్ష్మీదేవమ్మ, కుమారుడు తిప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అరుణా రెడ్డి (యూఎస్ఏ), కొండా రెడ్డి నిర్మలమ్మ, కొడుకు కొండారెడ్డి కిరణ్ రెడ్డి, స్వేతా రెడ్డి దంపతులు, గుగ్గిల జగన్, శ్రావణి దంపతులు, తిప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చందన దంపతులు, చెరుకు కుమార స్వామి, సువర్ణలక్ష్మి దంపతులు, తిప్పిరెడ్డి రాంచంద్రారెడ్డి, నిరంజనీదేవి (యూఎస్ఏ) ఉచిత అన్నదానం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు బతుకమ్మ, కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు ఆవుల రాములు, కృష్ణమాచారి, కడారి వెంకటయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, కురుమయ్య, భూపతి సాగర్ పాల్గొన్నారు.

ఘనంగా శివనారాయణస్వామి జాతర

» కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



కల్యాణోత్సవం జరిపిస్తున్న పండితులు

మానవపాడు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో శుక్రవారం బాలయోగి శివనారాయణస్వామి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలయోగి శివనారాయణ స్వామి ఆశ్రమం ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి, భూదేవి మూల విగ్రహాలకు కల్యాణోత్సవాన్ని వేదపండితుల నడుమ. ఐదు జంటలతో కలిసి జరిపించారు. ప్రతీ ఏడాది ఈ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, కల్యాణోత్సవం అనంతరం భక్తులకు శివనారాయణస్వామి సమాధి దర్శనం క ల్పించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. శుక్రవారం సా యంత్రం పొద్దుపోయాక ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి నుంచి మొదలుకొని తెల్లవారుజాము వరకు ఆలయంలో అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

కందులు ఎన్ని తెచ్చినా కొంటాం

- మార్చి 31 వరకు కొనుగోళ్లు ఉంటాయి
- రైతులకు సూచించిన ఎన్‌సీసీఎఫ్ రాష్ట్ర ఇన్‌చార్జి రవిచంద్ర



రైతులతో మాట్లాడుతున్న ఎన్‌సీసీఎఫ్ స్టేట్ ఇన్‌చార్జి రవిచంద్ర, అధికారులు

అలంపూరుచౌరస్తా, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): రైతులు కందులు ఎన్ని క్వింటాళ్లు తెచ్చినా కొంటామని ఎన్‌సీసీఎఫ్ తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జి రవిచంద్ర అన్నారు. శుక్రవారం ఆయన అలంపూరు చౌరస్తాలో మార్కెట్ యార్డులో జరుగుతున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన కందులను పరిశీలించారు. మార్చి 31 వరకు కొంటామని రైతులెవరూ తొందరపడవద్దని అన్నారు. నాణ్యమైన కందులే తేవాలని రైతులకు సూచించారు. ఎకరాకు కనీసం 6 క్వింటాళ్లు కొనాలని రైతులు కోరారు. ఇదే విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, త్వరలో ఒక నిర్ణయం వెలువడుతుందని సదరు అధికారి వివరణ ఇచ్చారు. రైతుల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి గౌరి నాగేష్, ఎన్‌సీసీఎఫ్ అధికారులు దువ్వా వినయ్, మహానామ, అలంపూరు పీఏసీఎస్ సీఈవో కేశవరెడ్డి ఉన్నారు.

గేదెల చోరీ ఘటనలో నిందితునికి రిమాండ్

పాపగల్(తాడూరు), ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని పాపగల్ గ్రామానికి చెందిన జంగిరెడ్డి అనే రైతుకు సంబంధించిన రెండు బర్రెలు గురువారం చోరీకి గురయ్యాయి. దీంతో బాధితుడైన జంగిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

శుక్రవారం చోరీకి గురైన రెండు గేదెలు మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామ సమీపంలో జంగిరెడ్డి వద్దనే గేదెల కాపరిగా ఉండే మల్లయ్యనే చోరీకి పాల్పడ్డట్లు తేలడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో వెంటనే గేదెలను రికవరీ చేసి రైతుకు అప్పజెప్పినట్లు ఎస్ఐ గురుస్వామి తెలిపారు. రెండు గేదెలు సుమారు రూ.80వేలు విలువ ఉంటుందన్నారు. ఈ చోరీకి సంబంధించి నిందితుడ్ని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

కారును ఢీకొట్టిన డీసీఎం

- డ్రైవర్‌పై కేసు నమోదు

మూసాపేట, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అడ్డాకుల మండలం కందూరు జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న కారును డీసీఎం ఢీకొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం వనపర్తి జిల్లా పెద్దమందడికి చెందిన వాకిటి రాకేష్ అతని మిత్రుడితో కలిసి హైదరాబాద్‌కు వెళ్తుండగా అదే వైపు వెళ్తున్న డీసీఎం కారు వెనకాల ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జుగా మారడంతో వాకిటి రాకేష్ ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ సంగ్రామ్‌బైన్స్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రేపటి నుంచి

భూలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

● 12న మహా రథోత్సవం

గద్వాల టౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సంస్థానాధీశుల ఇలవేల్పు భూలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు మంత్రాలయం రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ విచారణకర్త, న్యాయవాది దిన్నె ప్రభాకర్ రావు తెలిపారు. రాఘవేంద్ర మఠం గద్వాల బ్రాంచ్ మేనేజర్ స్వామిరాయతో కలిసి శుక్రవారం పట్టణంలోని కోట ఆలయంలో బ్రహ్మోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల ప్రధాన ఘట్టం మహారథోత్సవం మాఘ శుద్ధ పౌర్ణమి 12వ తేదీ బుధవారం రాత్రి 10గంటలకు నిర్వహించనున్నారు. ఈ నెల 9వ తేదీన మూలవిరాట్‌కు నిత్య విశేష ఫలపంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణ, సాయంత్రం పుణ్యాహవచనం, అంకురార్పణం, దేవతా ఆహ్వానం, దీక్షావస్త్రం, కలశ స్థాపనం, గోపూజ, ధ్వజారోహణం, ధనధాన్యపూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తొలిరోజు స్వామివారిని శేషవాహనంపై ఆలయ ప్రాకారంలో ఊరేగిస్తామని, మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి హాజరవుతారన్నారు. 10వ తేదీ సోమవారం స్వామి వారి కల్యాణోత్సవం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని, అనంతరం మయూర వాహనంపై ఊరేగింపు ఉంటుందని, ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతి దంపతులు హాజరవుతారన్నారు.

11న సాయంత్రం చారిత్రక లింగంబావిలో తెప్పోత్సవం ఉంటుందని, ముఖ్య అతిథులుగా కలెక్టర్ బీఎం సంతోష్ హాజరవుతారన్నారు.

న్యూస్ బాక్స్

రాయిచూర్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఆలయ ఈవో పురేందర్ కుమార్

గద్వాల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) జములమ్మ ఆలయంలో శుక్రవారం రాయిచూర్ ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో పురేందర్ కుమార్ శేషవస్త్రంతో సత్కరించారు. పరశురాముడి ఆలయంలో పూజలు చేశారు.

జోగుళాంబ అమ్మవారికి పూజలు

అలంపూరు: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామివార్లను కర్ణాటక రాష్ట్రం రాయచూర్ ఎమ్మెల్యే ఎస్.శివరాజ్‌పాటిల్ శుక్రవారం ఉభయ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో గణపతి పూజ, అభిషేకం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన వంటి విశేష పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సాయిసాకేత్‌రెడ్డి

గద్వాల క్రైం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని చింతలపేటకు చెందిన నెమలికంటి నవీన్‌కుమార్ మరణించిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడి వెంట ఉమ్మడి జిల్లా పీఏసీఎస్ డైరెక్టర్ సుభాన్, నాయకులు నవీన్ కుమార్‌రెడ్డి, వెంకటేష్, ధర్మనాయుడు, పవన్ యాదవ్, సంగాల నర్సింహులు, నర్సింహులు, రాజు ఉన్నారు.

అలంపూర్ మార్కెట్ యార్డు సెక్రటరీపై దాడి

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

అయిజ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజోతి): అయిజ మార్కెట్ యార్డులో అలంపూర్ మార్కెట్ సెక్రటరీ ఎల్లస్వామిపై దాడిచేసినట్లు తెలిపారు. పొట్టేళ్ల అమ్మకం విషయంలో మార్కెట్ ఫీజు చెల్లించాలని కోరినందుకు దాడి చేశారని తెలిపారు. అయిజ పట్టణంలో గురువారం వారాంతపు సంత కొనసాగుతోంది. ఈ సందర్భంగా అయిజ పట్టణానికి చెందిన నాగన్న, మహేష్, నరేందర్ సంతలో పొట్టేళ్ల కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి మార్కెట్ ఫీజు చెల్లించాలని మార్కెట్‌యార్డు సిబ్బంది వెంకటరాములు వారిని కోరారు. దీనితో వారి మధ్య మాటామాట పెరిగింది. దీనితోవారు తమ సిబ్బందిపై దాడిచేసి కొట్టారని అడ్డుకోబోయిన తనపై సైతం చేయి చేసుకోవటంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు అలంపూర్ మార్కెట్ సెక్రటరీ ఎల్లస్వామి తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ శ్రీనివాసరావును వివరణ కోరగా విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఘనంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

అలంపూరు, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అలంపూరులోని న్యూప్లాట్స్ కాలనీలో అభయ ఆంజనేయస్వామి దేవస్థానం భక్త బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ధ్వజస్తంభం, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ధ్వజస్తంభం, నవగ్రహా నాభిశిల, లింగమయ్య ప్రతిష్ఠలు చేసి పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి భక్త బృందం అన్నదానం చేశారు.

ఆదర్శ మహిళ రమాబాయి



రమాబాయి జయంతిలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

అయిజటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజానికి రమాబాయిని ఆదర్శ మహిళగా పరిచయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం అయిజలోని అంబేద్కర్ సర్కిల్‌లో రామాబాయి జయంతిని నిర్వహించారు. దేశంలో అణగారినవర్గాల కోసం తన జీవితం, తన పిల్లల జీవితాలు ఇబ్బందులకు గురైనా వెనుదిరగని గొప్పవ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మలుపులు.. ప్రమాదాల పిలుపులు

- ప్రమాదాలు జరుగుతున్నా ఎవరికీ పట్టని వైనం - సూచిక బోర్డులు, వేగ నియంత్రికల ఏర్పాటుపైనా అలసత్వం



గంగన్‌పల్లి, అల్లపాడు గ్రామాల మధ్యన ప్రమాదకరంగా రోడ్డు మలుపు



మైలగడ్డ నుంచి పాతపాలెం వెళ్లే దారిలో వ్యవసాయ బావి వద్ద ప్రమాదకర రోడ్డు మలుపు, ఏపుగా పెరిగిన ముళ్లకంప

కేటీదొడ్డి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాలకు వెళ్లే రోడ్లలో మూలమలుపులు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంప పెరగడంతో వాహనాలు దగ్గరికి వచ్చే వరకు గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. గంగన్‌పల్లి, అల్లపాడు గ్రామాల మధ్యన రోడ్డు, ఉమిత్యాల, కొండాపురం గ్రామాల దగ్గర ఉన్న మలుపులు కూడా ప్రమాదకరంగా ఉన్నాయి. మైలగడ్డ స్టేజీ నుంచి పాతపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు ఎన్నో మలుపులు ఉంది. ముఖ్యంగా మైలగడ్డ స్టేజీ నుంచి అర కిలోమీటర్ దూరంలో ఉన్న రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉండి రోడ్డును ఆనుకుని వ్యవసాయ బావిఉంది. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా పెద్దప్రమాదం జరిగే అవకాశం ఉంది. కనీసం మూలమలుపుల వద్ద సంబంధిత అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దారుణమని వాహనదారు లు, స్థానికులు వాపోతున్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని మలుపులు ఉన్న చోట సూచిక బోర్డులు, వేగనియంత్రికలు ఏర్పాటు చేయించాలని వాహనదారులు, ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

- కమిషనర్‌కు బీజేపీ నాయకుల విజ్ఞప్తి

అయిజటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అయిజ మునిసిపాలిటీలోని సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రూ.3కోట్ల ప్రజాధనంతో నిర్మించిన మార్కెట్ ఏడాదికాలంగా నిరుపయోగంగా ఉందని తెలిపారు. ఇప్పటికే దుకాణాల కేటాయింపుకు టెండర్లు పిలిచినప్పటికీ ప్రజలకు, వ్యాపారులకు అందుబాటులోకి తేవటంలేదని తెలిపారు. ఈ ప్రాంతంలో చికెన్, మటన్, కూరగాయలు ఇతరత్రా విక్రయాలు చేసే చిరువ్యాపారులు మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా దుమ్ము, ధూళితో మధ్యనే విక్రయాలు చేపడుతున్నారని తెలిపారు. దీనివల్ల ఈ దారిలో రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వివరించారు. మునిసిపాలిటీ పాలకవర్గం కూడా లేకపోవటంతో ప్రత్యేక చొరవ తీసుకుని సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు భగత్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్‌గౌడు, వీరయ్య ఆచారి, లక్ష్మణాచారి, రఘు, శివ పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



బీరప్పస్వామి ఆలయం ముందు ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న గ్రామస్థులు

అలంపూరుచౌరస్తా,ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ఉండవల్లి మండలంలోని బొంకూరు గ్రామంలో బీరప్ప ఆలయ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. గ్రామపెద్దల సహకారంతో గ్రామంలో నూతన బీరప్పస్వామి ఆలయాన్ని నిర్మించారు. శుక్రవారం వేదపండితులతో వేదమంత్రోచ్చరణల మధ్య, మంగళవాయిద్యాలతో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయం ఎదుట సుమారు 20అడుగుల రాతి ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలో ఆడపడుచులంతా ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో కుర్వ పెద్దలంతా కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించిన భాస్కర్‌రెడ్డి, పాలసుంకన్న, భరత్‌రెడ్డి, రైతుసంఘ ప్రెసిడెంట్ చంద్రన్న, సురేష్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డిని సన్మానించారు.

ఇథనాల్ కంపెనీ ఏర్పాటు రద్దు చేయాలి



రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

- ● 16వ రోజుకు చేరుకున్న రైతుల రిలే నిరాహార దీక్ష
- ● మద్దతు తెలిపిన బీఆర్‌ఎస్వీ, ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ నాయకులు

రాజోలి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దధన్వాడ గ్రామం శివారులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని కోరుతూ రైతులు గత 16రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రైతులకు, గ్రామస్థులకు శుక్రవారం యునివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డ భరత్‌బాబు మాట్లాడుతూ.. తుంగభద్ర నదీతీరంలో సారవంతమైన భూములను విషపూరితంగా చేసే ఇథనాల్ కంపెనీ ఏర్పాటుపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో తెలపాలని, 16రోజులుగా రైతులు రిలేనిరాహార దీక్షకు కూర్చున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఫ్యాక్టరీ రద్దు చేయాలని చేపట్టి ఉద్యమం కోసం పాలమూరు యూనివర్సిటీ విద్యార్థుల మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ రామకృష్ణగౌడ్, ఏబీవీపీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

చింతల అంజన్నకు ఘనంగా పల్లకీ సేవ

- ● ముగిసిన బ్రహ్మోత్సవాలు
- ● చింతరేవులలో మార్మోగిన నామస్మరణ

ధరూరు, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెద్దచింతరేవుల గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకులు స్వామివారికి విశేష పూజలు చేశారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటకు చెందిన భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆంజనేయస్వామికి అభిషేకాలు, పూజలుచేశారు. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు మాఘశుద్ధ దశమిని పురస్కరించుకుని అశేష భక్తజన సందోహం మధ్య స్వామికి పల్లకీసేవను వైభవంగా నిర్వహించారు. వ్యవస్థాపక వంశీయులు గిరిరావు, కార్యనిర్వహణాధికారి కవిత, అర్చకులు, భక్తులు బాజాభజంత్రీలు, మేళతాళాలు, స్వామివారి నామాలను స్మరిస్తూ ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక రథంలో ఉంచి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఉత్సవాలను ఆలయ వంశీయులతో పాటు కార్యనిర్వహణాధికారి సి.కవిత, అర్చకులు పర్యవేక్షించారు.



చింతరేవులలో కొనసాగుతున్న పల్లకీసేవ

57 ఉపకులాలను ఎస్సీ ఏ గ్రూపులో చేర్చాలి

- ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు

గద్వాల సర్కిల్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ఎస్సీకి చెందిన 57 ఉపకులాల జనాభాను వాస్తవంగా ప్రకటించి ఎస్సీ ఏ-గ్రూపులో చేర్చాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా 57ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందేకానీ ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించకుండానే 57ఉపకులాల జీవన విధానంపై తప్పుడు నివేదిక కమిషన్ తయారు చేసిందని ఆరోపించారు. ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నట్లు ప్రకటనలో వివరించారు. ఎస్సీ ఏ-గ్రూపులో 57 ఉప కులాలను చేర్చి ఐదుశాతం రిజర్వేషన్ ప్రకటించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యుత్ తీగలు తొలగించాలి



విద్యుత్ వైరుతగిలి ఎండిపోయిన చెట్టు

వడ్డేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వడ్డేపల్లి మునిసిపాలిటీ పరిధిలో దస్తగిరయ్య స్వామి చెట్టుకు మధ్యలో విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల ఎండిపోయింది. కొన్నేళ్లుగా కాలనీ మధ్యలో ఉన్న ఈభారీ చెట్టు ఉండగా, అందులో నుంచి విద్యుత్ తీగలు వెళ్లడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈవిషయాన్ని పలుమార్లు మునిసిపల్ సిబ్బందికి తెలిపినా పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ తీగలను మార్చాలని, చెట్టును కాపాడాలని కోరుతున్నారు.

బీసీల జనాభా తగ్గించడం రేవంత్‌రెడ్డి కుట్ర?

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్

గద్వాల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బీసీల జనాభా తగ్గించి బీసీ సమాజానికి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేస్తున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. 2023 నవంబర్ 10న కామారెడ్డిలో జరిగిన బీసీ డిక్లరేషన్‌లో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కర్నాటక సీఎం సిద్దరామయ్యతో కలిసి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు ధోకా చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 23శాతం నుంచి 42శాతంకు రిజర్వేషన్ పెంచి చట్టబద్ధ కల్పిస్తామని ఓట్లు వేయించుకొని బీసీలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. 2014లో కేసీఆర్ 24గంటల్లో సర్వే చేయించి బీసీల జనాభా 51శాతం ఉందని తేల్చాడని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి తన సర్వేలో 46శాతం ఉన్నారని చూపించాడని పదేళ్లలో బీసీ జనాభా పెరగాలి కానీ ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. ఇది తప్పుడు సర్వే బీసీల సంఖ్యను తగ్గించి మోసం చేస్తున్నాడని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అమలు చేసేందుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులను చూపుతూ.. పార్టీపరంగా 42శాతం కల్పిస్తామని మాట మార్చడం బీసీలను మోసం చేయడమేనని వివరించారు. బీసీ సమాజం సీఎం రేవంత్‌రెడ్డి మోసాలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

శానిటేషన్ సిబ్బందికి వస్తువుల అందజేత

- కమిషనర్ రాజయ్య

వడ్డేపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): వడ్డేపల్లి మునిసిపాలిటీలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి శుక్రవారం కమిషనర్ రాజయ్య సబ్బులు, కొబ్బెరినూనె, నిత్యావసర వస్తువులను అందజేశారు. వార్డుల పరిధిలో పర్యవేక్షణ తప్పనిసరి అని, ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసి, రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు.

సీఎంఆర్ ధాన్యం సమయానికి అందించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

● అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాలన్యూటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో ఖరీఫ్ 2024-25 ధాన్యం డెలివరీపై 37 రైస్‌మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్‌మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యాన్ని, ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. సీఎంఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలుగకుండా ఉటుందన్నారు. సన్నబియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వని బ్యాంక్ గ్యారెంటీలను త్వరగా ఇవ్వాలన్నారు. ప్రతీ రైస్‌మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని డీటీలకు సూచించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో స్వామికుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లరు ఉన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రయోగ పరీక్షలు



గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షను పరిశీలిస్తున్న అధికారి హృదయరాజు

గద్వాల సర్కిల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఈనెల 3నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి విడత ప్రయోగ పరీక్షలు శుక్రవారం ముగిశాయి. ఐదురోజుల పాటు సజావుగా పరీక్షలు కొనసాగాయని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, పరీక్షల జిల్లా కన్వీనర్ హృదయరాజు తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన జనరల్ ప్రయోగ పరీక్షలకు 42మంది విద్యార్థులకు 100శాతం హాజరయ్యారు. వృత్తి విద్యా ప్రయోగ పరీక్షలకు 130మందికి గాను 125 మంది హాజరయ్యారని, ఐదుగురు హాజరు కాలేదని తెలిపారు. మధ్యాహ్నం 25మంది విద్యార్థులకు 100శాతం హాజరుకాగా, వృత్తి వి ద్యా పరీక్షలకు 285 మంది విద్యార్థులకు గాను 269 మంది హాజరయ్యారని, 16 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

బోధనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి



గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డు వినియోగంపై శిక్షణ తరగతులకు హాజరైన ఉపాధ్యాయులతో విద్యాశాఖ అధికారి ఎస్తేర్‌రాణి

గద్వాల సర్కిల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని విద్యాశాఖ సమన్వయ అధికారి ఎస్తేర్‌రాణి సూచించారు. గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, మోమిన్‌మహల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ బోర్డును వినియోగించి తెలుగు, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టులను బోధించే అంశంపై ఒకరోజు శిక్షణా తరగతులు జరిగాయి. శిక్షణ తరగతులకు హాజరైన ఎస్తేర్ రాణి బోర్డు వినియోగంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

అలాగే ప్రాజెక్టులలో సహకరించేందుకు, ఆలోచనలను పంచుకునేందుకు తోడ్పాటునిస్తామని తెలిపారు. పాఠశాల ల్లో తప్పనిసరిగా ప్యానల్ బోర్డులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వివరించారు. కోర్సు డైరెక్టర్లు జహీరుద్దీన్, వెంకటనర్సయ్య, శోభారాణి, రిసోర్స్ పర్సన్స్ హాజరయ్యారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి



ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి సిద్దప్ప

- డీఎంహెచ్‌వో సిద్దప్ప

ఇటిక్యాల ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సక్రమంగా వైద్యం అందేవిధంగా చూడాలని, సిబ్బంది సమయపాలన పాటించి సేవలందించాలని డీఎంహెచ్‌వో సిద్దప్ప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో సిద్దప్ప ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామీణులకు వైద్య పరీక్షలు అందించాలన్నారు. అదేవిధంగా టీబీ, కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి సకాలంలో వైద్యసేవలు అందించాలని సూచించారు. ఫిబ్రవరి 10న నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 1నుంచి 19సంవత్సరాలలోపు పిల్లలకు అల్బెండజల్ మందులు అందించాలన్నారు. కార్యక్రమంలో వైద్యఅధికారులు తిరుమల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రాధిక, సిబ్బంది సత్యమ్మ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాలన్యూటౌన్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త, పాత రేషన్‌కార్డులో పేర్లు అదనంగా చేర్చడానికి సైట్‌ఓపెన్ అయ్యిందన్నారు. అర్హులైన లబ్ధిదారులు నేటి నుంచి మీ దగ్గరలోని మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి నిర్దిష్ట సమయం ఏమీ లేదని, దరఖాస్తు ప్రక్రియ నిరంతరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని గద్వాల నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.



వివరాలు తెలుపుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి